క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నర్మెట: మండలకేంద్రంలోని యాదవకాల నీలో ఉపాధి హామీ నిధులు రూ.15 లక్షల అంచనా వ్యయంతో తలపెట్టిన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి ప్రారంభించారు. వార్డు సభ్యులు కన్నెబోయిన కుమార్, ముక్కెర మహేందర్, పొన్నం బాలకృష్ణ, టీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్కల రవి, నాయకులు తీగుల్ల భూపతి రెడ్డి, పులి నర్సింహులు, ఎర్రబోయిన రాజు, నక్కల రాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు

చర్య తీసుకోవాలి



తరిగొప్పుల: మండలంలోని అంకుషాపూర్ లో దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడీ బీరప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపిన వారిపై చర్య తీసుకోవాలని గ్రామశాఖ అధ్యక్షుడు పోగుల ఎల్లయ్య అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు రాజు, సాంబారి రవి తదితరులు పాల్గొన్నారు.

నియామకం



బాలరాజు



వెంకటేశ్వర్లు

చిల్పూరు: బీఆర్‌ఎస్ పార్టీ చిల్పూరు మండల కమిటీలను ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సోమవారం ప్రకటించారు. ప్రస్తుత ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత భర్త బొమ్మిశెట్టి బాలరాజును పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, శ్రీపతిపల్లికి చెందిన మండల మాజీ అధ్యక్షుడు గుర్రపు వెంకటేశ్వర్లును పార్టీ మండల ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి పాటుపడతామని అన్నారు.

మొరం అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు

జఫర్‌గఢ్: మండలంలో మొరంను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై మాధవ్‌గౌడ్ హెచ్చరించారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. మండలంలోని ఉప్పుగల్లు శివారులోని సర్వే నంబర్ 1000లోని భూమిలో మొరాన్ని అక్రమంగా తరలిస్తున్న వాహనాలను పట్టుకున్నట్లు తెలిపారు. ఒక జేసీబీతో పాటు మూడు టిప్పర్లు స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. మొరం తరలిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తరలిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

పోచమ్మ పండుగకు ఆహ్వానం



బచ్చన్నపేట: మండలంలోని బచ్చన్నపేట శివారు గ్రామమైన ఎద్దుగూడెంలో పోచమ్మ దేవతకు బోనాలు, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి జెడ్పీ వైస్ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మిఅంజయ్యలను ఆహ్వానించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రాన్ని సోమవారం అందించారు. అలాగే పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రాలను పంపిణీ చేస్తున్నారు.

'అధికారంలోకి రావడం ఖాయం'



స్టేషన్‌ఘన్‌పూర్: రానున్న రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బొల్లపల్లి కృష్ణ అన్నారు. మండలంలోని తాటికొండలో నిర్వహిస్తున్న దర్గా ఉర్సు ఉత్సవాలకు ఆయన సోమవారం హాజరయ్యారు. ఉత్సవాల్లో అన్నదానం కోసం రూ.13వేలు ఉత్సవాల కమిటీకి విరాళంగా అందించారు. అనంతరం ప్రార్థనల్లో పాల్గొని పూజలు చేశారు. బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బేతి జయపాల్‌రెడ్డి, టి.నర్సింహారెడ్డి, చల్లా తిరుపతి, కోళ్ల శ్రీనివాస్‌గౌడ్, గట్టయ్య, కొడపర్తి రవి, రవినాయక్, కొమురయ్య, రాం నర్సయ్య, సంపత్, దర్గా కమిటీ సభ్యులు ఎండీ.అబ్బాస్, కుర్బాన్‌అలీ, అరాఫత్, మతిన్, ఆజమ్, అజస్ పాల్గొన్నారు.

ముందస్తు వేడుకలు



జనగామ: సత్య సేవా మహిళా సంఘం ఆధ్వర్యంలో..



జనగామ: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



జనగామ: శ్రీకల్ప ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన..



జనగామ: జేపీసీ ఆధ్వర్యంలో ర్యాలీ

జనగామ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో సోమవారం అన్ని వర్గాల ప్రజలు ముందస్తు వేడుకలు జరుపుకున్నారు. అవార్డుల ప్రదానంతోపాటు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఆర్టీసీ డిపోలో మేనేజర్ వి.జ్యోత్స్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో లింగాలఘణపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ, కౌన్సిలర్ బండ పద్మ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. అంతకు ముందు ఆర్టీసీ కార్మికుల పిల్లలకు సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ యాదమనిరావు, అసిస్టెంట్ ఇంజనీర్ రాఘవేంద్ర, కార్మిక నాయకులు రాజ్యలక్ష్మి, సురేందర్, గిరిమల్ల రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

- పెంబర్తిలో అభినందన సోషల్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి పురస్కారాలు–2023 ప్రదానం చేశారు. మహాత్మా జ్యోతిబా సావిత్రిబాయి పూలే గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ ఎం.అనిత అధ్యక్షతన జరిగిన వేడుకల్లో కవయిత్రి కొట్టె శ్రీలత మాట్లాడారు. ప్రముఖ కవయిత్రి డాక్టర్ కందాళ శోభారాణి స్మారక అవార్డు జి.కళావతి, ప్రముఖ రచయిత్రి బైరి ఇందిర స్మారక అవార్డు కొక్కొండ జగదీశ్వరికి అందజేశారు. పోలీసు శాఖ నుంచి జనగామ కానిస్టేబుల్ ఎస్.రాజకుమారి, క్రీడా రంగంలో కొదిరిపాక సంగీత మాధురి, విద్యా రంగంలో దడిగే మహేశ్వరి, కళారంగం తాళ్లపల్లి శ్రీవాణి, ప్రజాసేవలో జక్కుల అనిత, మహిళా సేవా సంఘాల్లో పల్లెర్ల లలిత, బేతి వాణికి స్త్రీ శక్తి పురస్కారాలు ప్రదానం చేశారు. ప్రముఖ మెజీషియన్ ఆనంద్ మ్యాజిక్ షో ఆకట్టుకుంది. సొసైటీ అధ్యక్షుడు అయిలా సోమనర్సింహాచారి, జి.వై.గిరి తదితరులు పాల్గొన్నారు.
- శ్రీ కల్ప ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకల్లో సంస్థ చైర్మన్ ఆలేటి కల్పలత 20 మంది మహిళలను సత్కరించారు. డాక్టర్ కల్నల్ భిక్షపతి, కౌన్సిలర్ వాంకుడోతు అనిత, ఎస్సై రఘుపతి పాల్గొన్నారు.
- మహిళల రక్షణకు ప్రభుత్వం, పౌర సమాజం బాధ్యత వహించాలని కోరుతూ జనగామ వాకథాన్–2023 ఫర్ ఉమెన్ సొసైటీ ఆధ్వర్యంలో నెహ్రూ పార్కు నుంచి ఆర్టీసీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జేపీసీ చైర్మన్ చక్రధారి, ఎంపీపీ జయశ్రీ ఉపేందర్ రెడ్డి, కౌన్సిలర్లు జక్కుల అనిత, పేర్ని స్వరూప, డాక్టర్ కల్నల్ భిక్షపతి, డాక్టర్ సుల్తాన్‌రాజ, డాక్టర్ ప్రీతి దయాళ్, ఎ.కృష్ణ, అబ్బాస్, మంగళంపల్లి రాజు, తుంగ కౌశిక్, వేంపటి అజయ్, కొండ్రా ప్రవీణ్, అనిల్ చౌహాన్, అరుణ్, నవీన్ పాల్గొన్నారు..
- సత్య సేవా మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 20వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో అధ్యక్షురాలు గంధమాల మహిమారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ జూకంటి లక్ష్మి శ్రీశైలం పాల్గొన్నారు. సెంటర్‌కు బొమ్మలు, పండ్లు అందజేశారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ పూర్ణిమ, టీచర్ వేముల స్వర్ణలత, సంఘం సభ్యులు సంతోష, విజయ, ఐసాక్, వందన పాల్గొన్నారు.
- 13వ వార్డులో కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళరాజు ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు.



పాలకుర్తి: అవగాహన కల్పిస్తున్న రవీందర్



జనగామ: ఆర్టీసీ డిపోలో వేడుకలు



13వ వార్డులో మహిళలకు కబడ్డీ పోటీలు



లింగాలఘణపురం: మాట్లాడుతున్న ఎంపీపీ



జనగామ రూరల్: మాట్లాడుతున్న జెడ్పీటీసీ దీపిక



తరిగొప్పుల: ర్యాలీ తీస్తున్న అంగన్‌వాడీలు

మహిళల్లో మానసిక ధైర్యం ముఖ్యం

లింగాలఘణపురం: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలంటే ముందుగా మానసికంగా ధైర్యంతో ఉండాలని ఎంపీపీ చిట్ల జయశ్రీ అన్నారు. సోమవారం మండలంలోని నెల్లుట్లలో అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ సావిత్రి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో పోటీపడాలని, తక్కువ అనే భావన కలుగనీయొద్దని కోరారు. సీడీపీఓ రమాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆడ, మగ అనే తేడా లేకుండా పిల్లలను పెంచాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. నవాబుపేటలో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో సర్పంచ్ జయను సన్మానించారు.

మహిళా దినోత్సవ ర్యాలీ

తరిగొప్పుల: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వసంత ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి బాల్య వివాహాలు, గృహ హింస, లింగ వివక్ష, బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జనగామ రూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఏసీడీపీఓ విక్టోరియా, జెడ్పీటీసీ నిమ్మతి దీపిక అన్నారు. సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పెంబర్తిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ పుష్పా, అంగన్‌వాడీ టీచర్లు అనిత, మహేశ్వరి, విజయ తదితరులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

పాలకుర్తి టౌన్: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్, నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. జోత్స్న, స్వప్న, భవాని, సర్పంచ్ యాకాంతరావు తదితరులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం



దేవరుప్పుల: మండలంలోని మాధాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. డీఈఓగా తేజశ్వర్, హెచ్‌ఎంగా సంధ్య, ఉపాధ్యాయులుగా వర్ష, విక్రమ్, సంగీత, శిరీషా, స్రవంతి, యాకన్న, భానుప్రసాద్, రాజేందర్, రవీందర్, లావణ్య, జయంతి రాణించి తమ ప్రతిభను కనబర్చారు. అనంతరం హెచ్‌ఎం గోవర్ధన్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రమేష్, జ్యోతి, మాధవి, శోభరాణి, రవి, వసంత పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి



బచ్చన్నపేట: ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా రెండో విడత చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని సర్పంచ్ ఏలూరి మాధవి కోరారు. మండలంలోని నక్కవానిగూడెంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, ఉపసర్పంచ్ కొయ్యడ రజితా శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టల స్వామి, సీఏ విమల, వీఓ రమ, అంగన్ వాడీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి



జనగామ రూరల్: జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని జర్నలిస్టులు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు వినతి పత్రం అందజేశారు.

చిల్పూరుగుట్టను మరింత అభివృద్ధి చేస్తా..



శ్రీధర్‌రావు

చిల్పూరు: దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఏడాది పాటు చిల్పూరుగుట్ట ఆలయ చైర్మన్‌గా అవకాశం ఇచ్చినందున అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. సోమవారం చిల్పూరు ఆలయ ప్రాంగణంలో ఇన్‌చార్జ్ ఈఓ వెంకట్రావు, అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులతో కలిసి మాట్లాడారు. ధర్మకర్తలు జంగిటి కుమార్, సంపత్‌రాజు, రవీందర్‌రెడ్డి, పోశయ్య, రజిత, చేరాలు, స్వామి, ఎల్లమ్మ పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్సీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా కర్ణాకర్



జనగామ రూరల్: జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా జనగామ మండలంలోని చౌడారం గ్రామానికి చెందిన యాసారపు కర్ణాకర్ నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం జాతీయ చైర్మన్ డాక్టర్ మహ్మద్ యాసిన్, రాష్ట్ర అధ్యక్షుడు భద్రయ్య నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

'విద్యుత్ ఉద్యోగుల ఆందోళన కొనసాగుతుంది'

జనగామ: విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ యాజమాన్యంతో జేఏసీ జరిపిన చర్చలు విఫలం కావడంతో తమ ఆందోళన కార్యక్రమాలు ఎప్పటిలాగే కొనసాగుతాయని జనగామ టీఎస్‌పీఈ జేఏసీ కో కన్వీనర్ చెట్టిపల్లి నరేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లు, ఆర్టిజన్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో జాప్యం జరగడంతో యాజమాన్యానికి అనేక సార్లు నోటీసులు ఇచ్చామని చెప్పారు. యాజమాన్యం నుంచి కనీస స్పందన లేకపోవడంతో ఫిబ్రవరి 16న మరోసారి వారికి నోటీసు అందించి, 24వ తేదీ నుంచి ఆందోళన బాట పట్టినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పురోగమనానికి విద్యుత్ ఉద్యోగులే ముఖ్య భూమిక పోషిస్తున్న విషయాన్ని ప్రభుత్వం, యాజమాన్యం గమనించి పెద్ద మనసుతో సమస్యకు పరిష్కారం చూపించాలని విన్నవించారు.

తిరుమలనాథ స్వామికి పల్లకీ పూజ



స్వామివారి పల్లకీ పూజ నిర్వహిస్తున్న అర్చకులు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని శ్రీతిరుమలనాథ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజైన సోమవారం స్వామివారికి చప్పట్లు, తాలాలు, మంగళవాయిద్యాలతో ఘనంగా పలకీ సేవ పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కలకోట రంగాచార్యులు, ఆలయ ప్రధాన పూజారి కలకోట రామానుజచార్యులు, అర్చకులు శేషాచార్యులు, జీడికంటి వరుణాచార్యులు, సంతోషాచార్యులు, సద్గుణాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు శాస్త్రోయుక్తంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో యాగశాల నిర్మాణదాత గన్ను శ్రీనివాస్‌సునీతదంపతులు, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, భక్తులు నీల గట్టయ్య, మహంకాళి రవీందర్, కుంభం నరేందర్, తెల్లాకుల రామకృష్ణ, కొలిపాక సతీష్, వెంకట్రామనర్సయ్య, యాద శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను గడప గడపకూ తీసుకెళ్లాలి



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న మురళీధర్‌గౌడ్

స్టేషన్‌ఘన్‌పూర్: కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బూత్ స్థాయిలో గడపగడపకు తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయడానికి శ్రేణులు కృషి చేయాలని బీజేపీ హనుమకొండ జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ మురళీధర్‌గౌడ్ అన్నారు. సోమవారం శివునిపల్లిలో ఐలోని అంజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నియోజకవర్గ స్థాయి పోలింగ్ బూత్ స్వశక్తికరణ్ అభియాన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత హామీలు, నిరంకుశ, అవినీతి పాలనను ప్రజలకు వివరించి చైతన్యవంతులను చేయాలని చెప్పారు. నియోజకవర్గ పాలక్ శ్రీనివాస్, ప్రభారి అశోక్, రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేశ్, సుభాష్, పార్లమెంట్ కోకన్వీనర్ యుగేందర్‌రెడ్డి, రఘురాం, వీరన్న ఉన్నారు.

అధికారం దిశగా పనిచేయాలి

పాలకుర్తి టౌన్: భారతీయ జనతా పార్టీ అధికారం దిశగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ పాసుగొటి పాపారావు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలోని సోమేశ్వర పంక్షన్‌హాల్‌లో పాలకుర్తి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సమయాన్ని వెచ్చించి గ్రామ, బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయడానికి పని చేయాలన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెదగాని సోమయ్య, రాష్ట్ర నాయకులు లేగా రామ్మోహన్‌రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, దుబ్బ రాజశేఖర్‌గౌడ్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్యూరిఫైర్ మిషన్ బహూకరణ



వాటర్ ప్యూరిఫైర్ మిషన్‌ను ప్రారంభిస్తున్న కూరెళ్ల ఉపేందర్

రఘునాథపల్లి: లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి అధ్యక్షుడు కూరెళ్ల ఉపేందర్ తన వివాహ దినోత్సవం సందర్భంగా మండలంలోని కంచనపల్లి ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ మిషన్‌ను బహూకరించారు. సోమవారం లయన్స్ ప్రతినిధులతో కలిసి పాఠశాలకు చేరుకొని వాటర్ ప్యూరిఫైర్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా స్వచ్ఛమైన తాగునీరు అందజేసేందుకు వాటర్ ప్యూరిఫై మిషన్‌ను బహూకరించామన్నారు. క్లబ్ సెక్రెటరి శంకర్‌రెడ్డి, శంకరయ్య, ప్రదీప్, బచ్చు శ్రీను, రాజేందర్, సోమేశ్వర్, మధు, హెచ్‌ఎం బాలకిషన్‌రావు, విజయప్రసాద్‌రెడ్డి, సీతలక్ష్మి, సంపత్‌కుమార్, రాహుల్‌వర్మ, శ్రీధర్, సోమన్న ఉన్నారు.

రైలుకిందపడి మహిళ ఆత్మహత్య

రఘునాథపల్లి: మతిస్థిమితం లేని ఓ మహిళ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రఘునాథపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. నర్సంపేట మండలం ధర్మరావుపేటకు చెందిన కొండోజు సాంబలక్ష్మి(61) అనే మహిళ కొద్ది రోజులుగా మతి స్థిమితం కోల్పోయింది. రఘునాథపల్లిలోని తన కూతురు ఇంటికి వచ్చిన సాంబలక్ష్మి సోమవారం ఉదయం రైల్వే స్టేషన్ సమీపంలోని కంచనపల్లి రైల్వే గేట్‌కు కొద్ది దూరంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రిలోని మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటిపై దాడి.. ఒకరికి గాయాలు

చిల్పూరు: తన వ్యవసాయ పొలంలో మరోవ్యక్తి బోర్ వేయిస్తుండగా అడ్డుకున్న వ్యక్తి ఇంటిపై సోమవారం దాడి చేయగా ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్సై వినయ్‌కుమార్, బాధితుల కథనం ప్రకారం.. మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కర్ణకంటి లక్ష్మీనారాయణ గ్రామంలో హోటల్ నిర్వహిస్తున్నాడు. అతనికి గ్రామ సమీపంలో వ్యవసాయ పొలం ఉంది. ఇదే గ్రామానికి చెందిన గుంటి భిక్షపతి పొలం కూడా ఇతని పొలం వెనుకాలే ఉంది. రెండు వారాల క్రితం లక్ష్మీనారాయణ పొలంలో భిక్షపతి బోర్ వేయించాడు. బోర్‌కు మోటార్ బిగిస్తుండగా లక్ష్మీనారాయణ అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇద్దరిని పోలీసులు స్టేషన్‌కు పిలిచి భిక్షపతికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు. సోమవారం బోర్‌కు స్టార్టర్ బిగిస్తుండగా లక్ష్మీనారాయణ అడ్డుకుని స్టాటరు గ్రామ పంచాయతీలో అప్పగించాడు. విషయం తెలుసుకున్న భిక్షపతి అతని కుమారుడు అనిల్ కుటుంబ సభ్యులు కోపంతో వచ్చి హోటల్‌లోని సామగ్రిని ధ్వంసం చేయడంతో పాటు లక్ష్మీనారాయణ, అతని భార్య కనుకలక్ష్మి, కుమారుడు శ్రీనివాస్–నవ్యలపై దాడి చేయగా శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

పరామర్శ

పాలకుర్తి టౌన్: పాలకుర్తి మండల కేంద్రంలో మృతి చెందిన వీరమనేని సోమేశ్వర్‌రావు, గాదేపాక ప్రశాంత్, బోనగిరి విజయలక్ష్మి కుంటుంబాలను సోమవారం పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు.

కోవిడ్ వ్యాక్సిన్ సర్టిఫికెట్ ఇవ్వాలి

జనగామ రూరల్: హజ్ యాత్రకు వెళ్లే వారికి కోవిడ్ వ్యాక్సిన్ సర్టిఫికెట్ ఇవ్వాలని పట్టణ ముస్లింలు కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ శివలింగయ్యకు వినతిపత్రం అందజేశారు. కోవిడ్ సమయంలో ఆరోగ్యంగా ఉన్న కొంత మంది వ్యాక్సిన్ వేసుకోలేదని అలాంటి వారు ఇప్పుడు హజ్‌యాత్ర వెళ్లేందుకు వ్యాక్సిన్ సర్టిఫికెట్ అవరమన్నారు. కావున యాత్రకు వెళ్లే ముస్లింలకు సర్టిఫికెట్ అందించాలని కోరారు. నాయకులు, సలీం, అన్వర్, హమీద్, రియాజ్ పాల్గొన్నారు.

కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి

కొడకండ్ల: హోలియదాసరి కుల ధ్రువీకరణ పత్రాల జారిలో ఆలస్యం లేకుండా సత్వరమే అందించాలని హోలియదాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జహంగీర్, కోశాధికారి రేండ్ల శంకర్, జిల్లా మహిళ అధ్యక్షురాలు బొల్లు లక్ష్మి కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కోల చంద్రమోహన్ కల్సి వారు విన్నవించారు. ఇందుకు తహసీల్దార్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. మండల అధ్యక్షుడు రమేష్, తెలకలపల్లి ముత్యాలు, పెద్ద ముత్యాలు, పులి వెంకన్న, కుమారస్వామి వెంకన్న పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలకు రూ.20 వేలు అందజేత

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండలో నిర్వహిస్తున్న దర్గా ఉర్సు ఉత్సవాలకు వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి రూ.20వేలు విరాళంగా దర్గా కమిటీకి సోమవారం అందించారు. అదేవిధంగా గ్రామంలో నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాల్లో వైస్‌ఎంపీపీ సుధీర్‌రెడ్డి, సర్పంచ్ చల్లా ఉమా పాల్గొని ప్రార్థనలు చేశారు.

సంక్షిప్తంగా

ఆర్థికసాయం



బచ్చన్నపేట: మండలంలోని బసిరెడ్డిపల్లికి చెందిన బండకింది నరసింహులు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. కాగా, విరాళాలు సేకరంచిన గ్రామస్తులు రూ.72 వేలను సోమవారం బాధిత కుటంబసభ్యులకు అందజేసి వారిని పరామర్శించారు. నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

అంగన్‌వాడీలో అన్నప్రాసన

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం–1లో పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేసినట్లు అంగన్‌వాడీ టీచర్ ప్రేమలక్ష్మి తెలిపారు. సోమవారం అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల పుట్టిన రోజు వేడుకలను కూడా చేస్తామని చెప్పారు. అలాగే పిల్లల ఎత్తుకు తగ్గ బరువును పరిశీలించి బరువు తక్కువగా ఉన్న వారికి పౌష్టికాహారాన్ని అందిస్తామన్నారు. మమత, సంధ్య, రోజా, దీక్షిత, రజిత, దీపిక, శ్రీలత, శ్రీవాణి, మల్లమ్మ పాల్గొన్నారు.

మొక్కలను రక్షించాలి

బచ్చన్నపేట: వన నర్సరీల్లోని మొక్కలను రక్షించాలని, అలాగే రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కల చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించి కంచెను ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి వన నర్సరీలను, పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన వారు ఈజీఎస్ పనులకు జీపీల్లో పనిదినాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సాగునీటి విడుదలపై అన్నదాతల హర్షం

దేవరుప్పుల: పంటల పరిరక్షణ కోసం పెద్దమడూరు హనుమాన్ చెరువులోకి నవాబుపేట రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేయడం పట్ల అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ , మంత్రి దయాకర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్, పెండెల దశరథ, ముత్యాల యాదగిరి, నరేష్, సత్తయ్య పాల్గొన్నారు.

హామీలు విస్మరించిన పార్టీలకు గుణపాఠం చెప్పాలి

రఘునాథపల్లి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు విస్మరించిన పార్టీలకు గుణపాఠం చెప్పాలని టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య అన్నారు. సోమవారం మండలంలోని నిడిగొండలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల మల్లేష్, మండల కార్యదర్శి కొంగరి నర్సింగరావు, ఈర్యానాయక్, బైరగోని బాలయ్య, నకీర్త సత్తయ్య, యాదగిరి పాల్గొన్నారు.